

తల్లిగారింటికి వెళ్లడం సంతోషం



రామగుండం: ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటాం. ఎంత బిజీగా ఉన్నా బతుకమ్మ పండుగకు తప్పనిసరిగా తల్లిగారింటికి వస్తేనే మనసుకు తృప్తి అనిపిస్తుంది. సద్దుల బతుకమ్మ పండుగకు నా బాల్యస్నేహితులు, బంధువులు అందరినీ కలుసుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుంది. – వొల్లాల కృష్ణవేణి, రామగుండం

సంస్కృతిని మర్చిపోతున్నారు



యైటింక్లయిన్‌కాలనీ: మా కాలంలో బతుకమ్మ పండుగ వస్తుందంటే తల్లిగారి ఇంటికి వెళ్లి సంతోషంగా గడిపేవాళ్లం. మన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ బతుకమ్మ సంబరాలు జరుపుకునేవాళ్లం. ఇప్పుడు అలాంటి పరిస్థితులు కనబడడం లేదు. మన సంస్కృతిని మర్చిపోతున్నారు. – అనవేని భాగ్యలక్ష్మి, యైటింక్లయిన్‌కాలనీ

పాటల్లేవ్.. చప్పట్లు లేవు



పెద్దపల్లిరూరల్: బతుకమ్మ పండగొచ్చిందంటే ఎంతో సంబర పడేటోళ్లం. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోట ఉంచేది. చప్పట్లు కొడుతూ.. పాటలు పాడుతూ హుషారుగా బతుకమ్మ ఆడేవాళ్లం. కానీ ఇప్పుడు పాటల్లేవ్.. చప్పట్లు లేవు. డీజే పాటలకు బతుకమ్మ ఆడుతున్నరు. – పూలమ్మ, కాసులపల్లి, పెద్దపల్లి మండలం

క్లుప్తంగా

గ్రామాల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యం



మంజూరు పత్రం అందిస్తున్న మంత్రి అడ్లూరి

జూలపల్లి: గ్రామాల్లో ప్రజలకు అవసరమైన వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని అబ్బాపూర్ యాదవ సంఘం కమ్యూనిటీ భవనంలో అదనపు నిర్మాణానికి రూ.5లక్షల నిధుల మంజూరు పత్రాన్ని ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో యాదవ సంఘం నాయకులకు అందజేశారు. అబ్బాపూర్ మాజీ ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దండె వెంకటేశం, యాదవ సంఘం నాయకులు కొమ్మ రాజేశం, కత్తెర్ల వెంకటి, రాజేశం, గాండ్ల మోహన్, పుట్ట మల్లయ్య, కత్తెర్ల కొమురయ్య, కొమ్మ నర్సయ్య ఉన్నారు.

సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తాం



మాట్లాడుతున్న శ్రీనివాస్

మంథని: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారానే వ్యాపార వైవిధ్యం సాధ్యమవుతుందని, సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తామని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 87వ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం కలెక్టర్ గుంజపడుగు గ్రామ శివారులో 4ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించారని అన్నారు. రూ.3.50కోట్లతో ఏర్పాటు చేసే సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా సంఘానికి ఏడాదికి సుమారు రూ.50లక్షల ఆదాయం సమకూరుతుందన్నారు. మొదటిసారిగా సంఘానికి వచ్చిన ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, డైరెక్టర్ మేదరవేన ఓదెలును పాలకవర్గ సభ్యులు సన్మానించారు. సంఘం ఉపాధ్యక్షులు బెల్లం కొండ ప్రకాశ్‌రెడ్డి, మాచిడి రాజుగౌడ్, టీజీఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, నాయకులు మూల పురుషోత్తంరెడ్డి, భూడిద గణేశ్, బెజ్జంకి డిగంబర్, రామడుగు మారుతి, నామని సుగుణ, నాగుల రాజయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, శ్రీకాంత్, లింగయ్య పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన కందుల సంధ్యారాణి



బండి సంజయ్‌తో కందుల సంధ్యారాణి

రామగుండం: బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి శుక్రవారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిశారు. ఈ సందర్భంగా తన అనుచరులను కేంద్రమంత్రికి పరిచయం చేశారు. అంతర్గాం బీజేపీ అధ్యక్షుడు బోడకుంట సుభాష్ ఉన్నారు.

ఎన్నికల నిర్వహణపై పీవోలకు శిక్షణ

ధర్మారం: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ధర్మారం, జూలపల్లి, ఎలిగేడు మండలాలకు చెందిన 252 మంది ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. డీఎస్‌పీవో వేణుగోపాల్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో ప్రభాకర్, ఎంపీవో రమేశ్, టీఓటీ కృష్ణారెడ్డి, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన



సుల్తానాబాద్‌లో కురుస్తున్న వర్షం

సుల్తానాబాద్: పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం ఉరుములు, పిడుగులతో కూడిన వర్షం కురిసింది. దీంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సుల్తానాబాద్‌లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కు సమాచారం అందివడంతో మున్సిపల్ కార్మికులను పంపించి రోడ్డుపైకి వచ్చిన నీటిని తొలగించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వాహనాల తనిఖీ

ఓదెల: మండలంలోని పొత్కపల్లి, ఇందుర్తి, శానగొండ, రూపునారాయణపేట గ్రామాల్లో ఎస్సై దికొండ రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. అనుమతి లేని వాహనాలకు జరిమానా విధించారు.

లలితాదేవిగా అమ్మవారి దర్శనం



పెద్దపల్లిరూరల్: కుంకుమ పూజలు



రామగుండం: శ్రీగజానన యూత్ మండపంలో..



యైటింక్లయిన్‌కాలనీ: కుంకుమ పూజలో మహిళలు



జూలపల్లిలో..



కమాన్‌పూర్ మండల కేంద్రంలో..



ఫెర్టిలైజర్‌సిటీ: గౌతమినగర్ చౌరస్తాలో..



పాలకుర్తి: బసంత్‌నగర్‌లో కుంకుమపూజలు



సుల్తానాబాద్‌రూరల్: నర్సయ్యపల్లిలో..



ధర్మారం: పూజలు చేస్తున్న భక్తులు

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్‌రూరల్/యైటింక్లయిన్‌కాలనీ/ధర్మారం/రామగుండం/కమాన్‌పూర్/ఓదెల/ఫెర్టిలైజర్‌సిటీ/పాలకుర్తి/ముత్తారం/కాల్వశ్రీరాంపూర్/జూలపల్లి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం లలితాదేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు సిద్ధం చేసిన పసుపు కొమ్ముల మాలలు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించారు. దుర్గామాత మండపాల్లో మహిళలు కుంకుమ పూజలు చేశారు.

రహదారి సిగ్నల్స్ వద్ద పశువుల హల్‌చల్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ జంక్షన్ రహదారి ట్రాఫిక్ సిగ్నల్ వద్ద శనివారం సుమారు ఏడెనిమిది పశువులు హల్‌చల్ చేశాయి. వీటిలో నాలుగు ఎద్దులు ట్రాఫిక్ జంక్షన్ దగ్గర ఒకదానిపై ఒకటి దాడి చేసుకున్నాయి. దీంతో వాహనదారులు భయందోళనకు లోనయ్యారు. సుమారు 20 నిమిషాలపాటు ఈ కొట్లాట కొనసాగింది. రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రహదారిపై వెళ్తున్న కొందరు స్పందించి పశువులను చెదరగొట్టారు. రహదారులపై ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. పశువుల యజమానులపై చర్య తీసుకునే అంశంపై అధికారులు మౌనం పాటిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. రోడ్లపై ఉంటున్న పశువులతో ఏదైనా ప్రమాదం జరిగితే, ఎవ రు బాధ్యత వహిస్తారని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.



ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కొట్లాడుతున్న పశువులు

సంక్షిప్త వార్తలు

• ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలు

పాలకుర్తి: మండలంలోని ఈసాలతక్కళ్లపల్లికి చెందిన ఓడ్నాల సురేశ్‌ను శుక్రవారం ట్రాక్టర్ ఢీకొనడంతో గాయాలయ్యాయి. సురేశ్ కమాన్‌పూర్ మండల పరిధిలోని ఓ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఉదయం విధులకు బైక్‌పై వెళ్తుండగా కన్నాల–రాణాపూర్ గ్రామాల మధ్య గల రోడ్యాం వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. దీంతో అతను బైక్‌పై నుంచి కిందపడటంతో గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. హెల్మెట్ ధరించడం మూలంగానే తనకు ప్రాణాపాయం తప్పిందని సురేశ్ తెలిపారు.

• రోడ్డు ప్రమాదంలో మైనర్‌కు తీవ్రగాయాలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్ రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మైనర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. రామగుండం ఎంఎస్ నగర్‌కు చెందిన మైనర్ (17ఏళ్లు) బైక్‌పై రామగుండం నుంచి గోదావరిఖనికి వెళ్తుండగా ముందుగా వెళ్తున్న ఓ వాహనానికి ఢీకొనడంతో ప్రమాదం జరిగి తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ సిబ్బందితో వెళ్లి అతడిని చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు కుటుంబసభ్యులు కరీంనగర్‌కు తీసుకెళ్లారు. గాయపడిన మైనర్ తండ్రి రెండురోజుల క్రితం మృతి చెందినట్లు తెలిసింది. ప్రమాదానికి కారణమైన వాహనం వివరాలను తెలుసుకునేందుకు పోలీసులు విచారణ చేపట్టారు.

• వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ యోగా, వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం కాలనీ అబ్దుల్‌కలాం స్టేడియంలో అసోసియేషన్‌ను స్థాపించి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంద్రయ్య, జనరల్ సెక్రటరీగా సందనవేన కుమార్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్‌గా పున్నం సంపత్, కార్యవర్గ సభ్యులు సారయ్య, శంకర్, నారాయణ, తిరుపతి, శ్రీనివాస్, కేశవులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

• నూతన కార్యవర్గం ఎన్నిక

పాలకుర్తి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం బసంత్‌నగర్ గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్సీ సంఘం సమావేశం నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా గంధం అంజనేయులు, అధ్యక్షుడిగా కచ్చపాక రవిరాజ్, ఉపాధ్యక్షులుగా రేణికుంట సతీష్, తగరం రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కాదాసు సంపత్, జాయింట్ సెక్రటరీగా కందుకూరి ఎల్లయ్య, కోశాధికారిగా అంబాల భరత్, ప్రచార కార్యదర్శిగా కచ్చపాక తిరుపతి, సలహాదారులుగా బడుగు మహేందర్, రాయమల్లు, కార్యవర్గ సభ్యులుగా మల్లేశ్, దుర్గయ్య, రాయమల్లు, రమేశ్ ఎన్నికయ్యారు.

• మృతుల కుటుంబాలకు పరామర్శ

పాలకుర్తి: మండల పరిధిలోని కొత్తపల్లిలో ఇటీవల పలువురు మృతిచెందారు. ఈ మేరకు పర్శ బుగ్గమ్మ, రేగుల కవిత కుటుంబాలను శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు 50కేజీల బియ్యం అందజేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు ఎంపీ హామీ ఇచ్చినట్లు వివేక్ యువసేన జిల్లా అధ్యక్షుడు గొట్టిపర్తి నరేశ్ తెలిపారు. రమేశ్, ధర్మేందర్, రమేశ్, సంతోష్ ఉన్నారు.

• బీజేపీ మండల కమిటీ ఖరారు

ధర్మారం: బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు ఆదేశాల మేరకు ధర్మారం మండల అధ్యక్షుడు తీగుళ్ల సతీశ్‌రెడ్డి శుక్రవారం పార్టీ మండల పూర్తిస్థాయి కమిటీని ఖరారు చేశారు. మండల ఉపాధ్యక్షులుగా కర్రె లక్ష్మణ్, దేవి కొమరేష్, సామంతుల కిరణ్, బైరి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కిరణ్, దేవి రాజలింగు, గోనె సాయి, కార్యదర్శులుగా జనగామ సంజీవ్, చీకట్ల శేఖర్, పల్లె లక్ష్మణ్, సాగంటి నర్సయ్య, కోశాధికారిగా కేశవేణి నాగరాజుతో పాటు కార్యవర్గ సభ్యులను నియమించినట్లు తెలిపారు. యోవమోర్చా మండల అధ్యక్షుడిగా మామిడి చందు, ఎస్సీ, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా రవి, కిసాన్‌మోర్చా అధ్యక్షుడిగా దీటి మల్లయ్యను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

• ఎల్‌వోసీ అందజేత

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన గుమ్మడి సాయిచరణ్‌కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శుక్రవారం రూ.2లక్షల 50వేల ఎల్‌వోసీ అందజేశారు. సాయిచరణ్ కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చేరాడు. వైద్యఖర్చుల కోసం మంత్రిని ఆశ్రయించగా మంత్రి ఎల్‌వోసీ మంజూరు చేసి అందించారు.

• వ్యాసరచన విజేతలకు బహుమతి

జూలపల్లి: తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రపై విద్యార్థులకు మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు విద్యార్థి, యువజన సంఘాల అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు నాగుల అన్వేష్, మేరుగు కనుకయ్య, కంచి శ్రీనివాస్, కోడూరి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

• బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడిగా మండల వాసి

జూలపల్లి: భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని అబ్బాపూర్‌కు చెందిన రైల్వే ఉద్యోగి బొమ్మెనవేని చంద్రమౌళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ ఆధ్యక్షతన గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

సింగరేణిలో దసరా సెలవు మార్చాలి

గోదావరిఖని: దసరా పండుగ, గాంధీ జయంతి ఒకేరోజు వస్తున్నందున దసరా సెలవు తేదీ సింగరేణిలో మార్చాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మహాత్ముడి జయంతి రోజు జీవహింసకు పాల్పడడం చట్ట విరుద్ధమని, దసరా పండుగను కార్మికులు కార్మిక కుటుంబాలు సంతోషంగా జరుపుకోవడం కోసం అక్టోబర్ 1 లేదా అక్టోబర్ 3న దసరా సెలవు ప్రకటించాలని విన్నవించారు. ఒకేరోజు రెండు పీహెచ్‌డీ ఉండటం మూలంగా కార్మికులు ఆర్థికంగా నష్టపోతారన్నారు. సింగరేణి సీఎండీ, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ విషయంపై నిర్ణయం తీసుకోవాలన్నారు.

నేడు ఆర్జీ–1 ఏరియాలో బతుకమ్మ సంబరాలు

గోదావరిఖని: స్థానిక ఆర్‌సీఓఏ క్లబ్‌లో శనివారం సాయంత్రం 6గంటలకు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు జీఎం లలిత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బతుకమ్మ పోటీల్లో పాల్గొనే మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు, లక్కీడిప్ బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్‌తో డీఆర్‌యూసీసీ ప్రతినిధి భేటీ

రామగుండం: ఇటీవల సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే కేంద్ర కార్యాలయం రైల్ నిలయంలో జరిగిన డీఆర్‌యూసీసీ ప్రతినిధుల సమావేశంలో స్థానిక ప్రతినిధి అనుమాస శ్రీనివాస్ పలు అంశాలను లేవనెత్తిన క్రమంలో శనివారం ద.మ.రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏకే.గుప్తా కార్యాలయం నుంచి సమస్యలపై చర్చించేందుకు ఆహ్వానం పంపారు. డీఆర్‌యూసీసీ ప్రతినిధి డిప్యూటీ జీఎం ఛాంబర్‌లో పలు అంశాలపై చర్చించారు.

బాధితుడికి కృత్రిమ కాలు అందజేత

కాల్వశ్రీరాంపూర్: ప్రమాదంలో కాలు కోల్పోయిన మండల కేంద్రానికి చెందిన దంతెనపెల్లి సమ్మయ్యకు ఆలయ ఫౌండేషన్ నేతృత్వంలో కృత్రిమ కాలు అమర్చారు. ఆలయ ఫౌండేషన్ మండల బాధ్యుడు కల్లెపెల్లి సాగర్, సభ్యులు కీర్తి నాగార్జున, లంక సురేశ్‌ను బాధితుడు సంప్రదించాడు. కాగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పి.నరహరి చొరవతో హైదరాబాద్‌కు చెందిన భగవాన్ మహావీర్ ట్రస్ట్ సహకారంతో కృత్రిమ కాలు అందించినట్లు సాగర్ పేర్కొన్నాడు. బాధితుడు వారికి కృతజ్ఞతలు తెలిపాడు.

రైల్వే అండర్ బ్రిడ్జిలో నిలిచిన వరద నీరు

ఓదెల: మండలంలోని ఉప్పరపల్లె, ఓదెల, పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి రైల్వే అండర్‌బ్రిడ్జిలో వర్షం నీరు నిండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో అండర్‌బ్రిడ్జిలో వరద చేరి పెద్దపల్లి నుంచి ఓదెల, ఉప్పరపల్లె, కొలనూర్‌కు వచ్చే ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఉప్పరపల్లె, కొత్తపల్లి అండర్‌బ్రిడ్జిలు పూర్తిగా వరదతో నిండటంతో పెద్దపల్లి నుంచి వచ్చే ప్రయాణికులు ఉప్పరపల్లె మీదుగా రేగడిమద్దికుంట నుంచి వెళ్తున్నారు. రైల్వే అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయకపోవటంతో ప్రయాణికులు తిప్పలు పడుతున్నారు.



ఉప్పరపల్లె అండర్‌బ్రిడ్జిలో నిలిచిన వరద

పోటీ ప్రపంచానికి దీటుగా ఉపాధి శిక్షణ



మాట్లాడుతున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: పోటీ ప్రపంచానికి దీటుగా సింగరేణి యాజమాన్యం స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇస్తోందని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అన్నారు. స్థానిక తిలక్‌నగర్‌లోని సింగరేణి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా ఎంఎస్ఎంఈ సౌజన్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, కంప్యూటర్ గ్రాఫిక్ డిజైనింగ్ శిక్షణ తరగతులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. సంస్థ ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవీటీసీ డీజీఎం డినేల్‌కుమార్, ఎంఎస్ఎంఈ డిప్యూటీ డైరెక్టర్ దశరథం, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, డీవైఎస్ఈ వేణుగోపాల్, కృష్ణమురళి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కోలిండియా స్థాయిలో సింగరేణి పేరు నిలబెట్టాలి



బహుమతులు ప్రదానం చేస్తున్న జీఎంలు సుధాకర్‌రావు, నాగేశ్వరరావు

రామగిరి: క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి కోలిండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం–3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల జనరల్ మేనేజర్లు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు ఆకాంక్షించారు. రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కంపెనీ స్థాయి బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్‌రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

గోదావరిఖని: శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం ఆర్జీ–1 ఏరియాలోని జీడీకే–5 ఓసీపీలో జీఎం లలిత్‌కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో అన్నప్రసాద వితరణ చేశారు. ప్రాజెక్టు అధికారి రమేశ్, ఇంజినీర్ రమేశ్, మేనేజర్ రమేశ్‌బాబు, అనిల్‌గబాలే, సీఎంఓఏఐ సెంట్రల్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అధికారులు శ్రీనివాస్, చంద్రమౌళి, రాములు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు సుభిక్షంగా ఉండాలి

రామగిరి: అమ్మవారి దయ, కరుణాకటాక్షలతో సింగరేణి కార్మికులు సుభిక్షంగా ఉండాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు కోరుకున్నారు. ఏపీఏ గని వద్ద దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన చండీ హోమం, మహాప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్‌వోటూ జీఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మేనేజర్ పెంచలయ్య పాల్గొన్నారు.

'మా భూమి మాకు ఇప్పించండి సారూ'



ఆవేదన వ్యక్తం చేస్తున్న విజయ

పెద్దపల్లిరూరల్: 'మాకు ఉన్న భూమిని సమీప బంధువు అని కౌలుకు ఇస్తే.. అధికారులతో కలిసి ఎలాంటి ఆధారాలు లేకున్నా ఎకరం భూమిని వక్రమార్గంలో పట్టా చేసుకుని మాకు అన్యాయం చేశారు' అంటూ పెద్దపల్లి మండలం భోజన్నపేటకు చెందిన దేవ లాలయ్య భార్య విజయ ఆవేదన వ్యక్తం చేసింది. భూమి అక్రమ పట్టాను రద్దు చేసి తమ భూమిని తమకే దక్కేలా చూడాలని అధికారుల చుట్టూ తిరిగి తిరిగి తన భర్త అనారోగ్యం బారిన పడ్డాడని వాపోయింది. కలెక్టరేట్‌లో ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదు చేసినా.. ఫలితంలేదని వాపోయింది. తమకు ఉన్న మూడున్నర ఎకరాల భూమిని సమీప బంధువుకే కౌలుకు ఇచ్చామని, అందులో ఎకరం భూమిని ఎలా పట్టా చేశారో చెప్పాలని తహసీల్దార్ ఆఫీసులో అడిగితే తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని రాతపూర్వకంగా ఇచ్చారని విజయ తెలిపింది. అధికారులు స్పందించి తమ సమస్య పరిష్కరించాలని కలెక్టర్‌ను వేడుకుంటోంది.

ఫైలు ఆర్డీవోకు పంపిస్తాం

పెద్దపల్లి మండలం భోజన్నపేటకు చెందిన దేవ లాలయ్య భూమి కి సంబంధించిన వివాదం పై విచారణ జరిపించాం. మూడున్నర ఎకరాల భూమి లాలయ్య పేరిట పాసుపుస్తకం కావాలంటున్నారు. అయితే ఎకరం భూమి మరొకరి పేరిట ఉందన్నారు. ఈ విషయమై రూపొందించిన నివేదికను ఆర్డీవో కార్యాలయానికి పంపాల్సి ఉంది. శనివారం కల్లా పంపిస్తాం. – రాజయ్య, తహసీల్దార్, పెద్దపల్లి



రామగుండం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



గోదావరిఖనిటౌన్: వేడుకల్లో జడ్జి స్వారిక

బతుకమ్మ వేడుకలు

రామగుండం/సుల్తానాబాద్/కమాన్‌పూర్/గోదావరిఖనిటౌన్: రామగుండం, సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కమాన్‌పూర్ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం బతుకమ్మ ఆడారు.



కమాన్‌పూర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద..



జ్యోతినగర్: నివాళి అర్పిస్తున్న నాయకులు



ఫెర్టిలైజర్‌సిటీ: ఎల్కలపల్లిగేట్‌లో..

చాకలి ఐలమ్మ జయంతి

పెద్దపల్లిరూరల్/జూలపల్లి/సుల్తానాబాద్/ధర్మారం/ఎలిగేడు/ఫెర్టిలైజర్‌సిటీ/రామగిరి/జ్యోతినగర్: వీరవనితగా చరిత్రలో నిలిచిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటితరం మహిళలకు ఆదర్శనీయమని రజక సంఘం నాయకులు అన్నారు. జిల్లావ్యాప్తంగా చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం ఆమె విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు.